@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || శనివారం 16, మార్చి 2024 || పేజీలు: 04



# కవిత అరెస్ట్

## ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ చేసిన ఈడీ.. ఢిల్లీకి తరలింపు



- కవితతో పాటు సిబ్బంది ఫోన్ల స్వాధీనం
- లోపలికెవరూ రాకుండా కేంద్ర బలగాల పహారా
- మధ్యాహ్నం 1.30 నుంచి తనిఖీలు, విచారణ..
- సాయంత్రం 5.20 గంటలకు అరెస్ట్
- అరెస్టుకు కారణాలతో 14 పేజీల సమాచారం
- అరెస్ట్ సమయంలో కేటీఆర్, హరీశ్‌రావు ముఖ్య నేతలు
- శ్రేణుల నిరసన.. మోదీ వ్యతిరేక నినాదాలు
- ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ కేటీఆర్ ప్రశ్న
- బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ
- నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, మార్చి 15:

ఢిల్లీ మద్యం విధానం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వ్యవహారం లో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవితను ఢిల్లీ ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) అధికారుల బృందం శుక్రవారం సాయంత్రం అరెస్టు చేసింది. బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన, పోలీసుల స్వల్ప లాఠీచార్జ్, నాటకీయ పరిణామాల మధ్య ఈడీ అధికారులు రాత్రి 8:45 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు తీసుకెళ్లి.. విమానంలో ఢిల్లీకి తరలించారు.

లిక్కర్ స్కాం కేసులో తనపై ఎటువంటి చర్యలు చేపట్టవద్దంటూ కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ విచారణలో ఉన్నందున.. ఆమెను అరెస్టు చేసే అవకాశం ఉండదని, ఈడీ బృందం సోదాలు నిర్వహించి మిగతా 2లో..





## పంటలు నష్టపోయిన రైతులకు పదివేల పరిహారం

- కాంగ్రెస్ రాగానే కరువు రాక
- రైతన్నలు, చేనేత కార్మికుల బలవన్మరణాలు
- వ్యవసాయాన్ని అథఃపాతాళానికి తీసుకెళ్లిన రేవంత్
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి15:

కరువుతో పాటు పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. నీరు అందక, కరెంట్ లేక పంటలు ఎండిపోయిన రైతులను గుర్తించి ఎకరాకు పదివేల పరిహారం అందించాలని ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తామని మోసం చేసిందని ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మిగతా 2లో..

## ఎన్నికల ముందు బీజేపీ హైడ్రామా

- మూడు ఎంపి సీట్లు గెలవాలన్న ప్లాన్
- కవిత అరెస్ట్‌పై కోమటిరెడ్డి వ్యాఖ్యలు

నేటి ఫోకస్ న్యూస్, నల్గొండ-మార్చి15:

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేస్తే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వ్యతిరేక ఓటుతో మూడు సీట్లు గెలవచ్చని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆశ పెట్టుకున్నారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల షెడ్యూల్ వచ్చే ముందు కవిత ఇంటి మీద మిగతా 2లో..

## ఆధ్యాత్మికతకు దిక్సూచి భారత్!

### ప్రపంచ ఆధ్యాత్మిక మహోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

నేటి ఫోకస్ న్యూస్, శంషాబాద్-మార్చి 15:

వేదభూమి, కర్మభూమిగా ఉన్న భారత్.. ప్రపంచ దేశాలకు ఆధ్యాత్మికత పరంగా దిక్సూచిగా నిలుస్తోందని రాష్ట్రపతి దౌప్రది ముర్ము అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు శాంతిసామరస్యాలను పంచుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో ఎంతో మంది సన్యాసులు, విశ్వగురువులు ఉన్నారని, ఇది మన భాగ్యం అని ఉద్ఘాటించారు. ఆధ్మాతికతతో ప్రజలకు తమ భవిష్యత్తును ఆనందమయంగా మార్చుకునే శక్తి లభిస్తుందని, ఆధ్యాత్మిక శక్తిని పొందాలనుకునే వారు ధ్యానాన్ని సాధన చేయాలన్నారు. మిగతా 2లో..



## కాంగ్రెస్‌లోకి దానం, పసునూరి!

- సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయిన బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే, ఎంపీ
- 18న కాంగ్రెస్‌లో చేరిక!
- సీఎం రేవంత్‌తో దానం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:

బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ సిట్టింగ్ ఎమ్మెల్యే, మరో సిట్టింగ్ ఎంపీ త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమయ్యింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. దానం నాగేందర్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆయన్ను కలిశారు. అరగంట సేపు జరిగిన ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ కార్యదర్శులు మన్సూర్ అలీఖాన్, విష్ణునాథ్, రోహిత్‌చౌదరి, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి పాల్గొన్నారు. రెండు మూడురోజుల్లో మంచి ముహూర్తం చూసుకుని కాంగ్రెస్‌లో మిగతా 2లో..



## మల్కాజిగిరిలో మోదీ రోడ్ షో

### పోటెత్తిన బీజేపీ కార్యకర్తల సందోహం

### అభివాదం చేస్తూ ముందుకు సాగిన ప్రధాని

- 1.3 కిలోమీటర్ల పొడవునా పూల వర్షం
- మోదీ నినాదాలతో దద్దరిల్లిన పరిసరాలు
- ప్రసంగించకుండానే కార్యక్రమం ముగింపు
- తెలంగాణలో లోక్‌సభ ప్రచారం షురూ
- నేడు నాగర్‌కర్నూల్‌లో ప్రధాని సభ

నేటి ఫోకస్ న్యూస్, మల్కాజిగిరి-మార్చి 15:

దక్షిణాదిలో బీజేపీ అత్యధికంగా ఆశలు పెట్టుకున్న తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. దేశంలోకెల్లా అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గమైన మల్కాజిగిరిలో పార్టీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా భారీ రోడ్‌షో నిర్వహించారు. మీర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్‌రోడ్డు వరకు 1.3 కిలోమీటర్ల మేర మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్



## పంటలు నష్టపోయిన రైతులకు
# పదివేల పరిహారం

(మొదటి పేజీ తరువాయి..)

ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల డీఏలు చెల్లించలేదని తెలిపారు. దివ్యాంగు లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని మోసం చేశారన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోందని చెప్పారు. ప్రస్తుతం ఉన్నది వచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు అని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది.. రాష్ట్రంలో కరువు వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ రాగానే ఆత్మహత్యలు మొదలయ్యాయని అన్నారు. ఇదేనా మీ పాలన అంటూ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రైతన్నలు, నేతన్నలు, ఆటో డ్రైవర్ల బలవన్మరణాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 174 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. కావాలంటే ఆత్మహత్య చేసుకున్న రైతన్నల పేర్లు, ఫోన్ నెంబర్లు, గ్రామాల పేర్లతో కూడిన వివరాలను కూడా అందజేస్తానని మీడియాకు తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ఉపాధి కోల్పోయి 38 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని.. పనిలేక సిరిసిల్లలో నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే మళ్లీ పాత కాంగ్రెస్ పాలన స్టార్ట్ అయ్యిందని చెప్పారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలాగే నేతన్నలు, చేనేత ఆత్మహత్యలు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రాష్ట్రంలో కరువు తెచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను నమ్ముకున్నందుకు రైతుల కుటుంబాలు, చేనేత కుటుంబాలు, ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఇది వంద రోజుల పాలనలో కాంగ్రెస్ సాధించుకున్న అప్రతిష్ట అని విమర్శించారు. ఈ ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ ఫెయిల్యూర్ అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు.. కాంగ్రెస్ పాలనతో పొలాలకు మంటలు అంటూ విమర్శలు చేశారు. పాలనలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తామని అన్నారని.. కానీ దానిపై అతీగతి లేదని హరీశ్ రావు అన్నారు. రైతు రుణమాఫీపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని తెలిపారు. ఆసరా ఫించన్లు పెంచుతామని.. ఉన్న పెన్షన్లు సరిగ్గా ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ పరువు పెంచే ప్రయత్నం చేస్తే.. రేవంత్ రెడ్డి కరువు పెంచడంలో పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశమంతా కరువు ఉందని చేతగాని మాటలు చెబుతూ.. రైతుల నోట్లో మట్టిగొడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు కనిపిస్తే.. పదేండ్ల తర్వాత రైతులు తమ పంట పొలాల్లో మంటలు పెట్టుకునే పరిస్థితులు రాష్ట్రంలో కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని శిఖరాగ్రంలో నిలబెడితే.. రేవంత్ రెడ్డి శిథిలావస్థలోకి నెడుతున్నారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో తాగునీటికి, సాగునీటికి లోటులేని పరిస్థితులు ఉంటే.. రేవంత్ రెడ్డి పాలనలో కన్నీళ్లకు కొరత లేని పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇచ్చేందుకు మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్ తీసుకొస్తే.. రేవంత్ రెడ్డి రాజ్యంలో ఖాళీ బిందెల ప్రదర్శన కనిపిస్తుందని అన్నారు. ఆయన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కూడా ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఖమ్మం పట్టణంలో అయితే మూడు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రతిరోజు ఇంటింటికీ తాగునీరు వచ్చిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఇవన్నీ ఏమైపోయాయని ప్రశ్నించారు. పక్కన కర్ణాటక రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది కదా.. వాళ్లను అడిగి సాగు నీరు కాకపోయినా కనీసం తాగు నీరు అయినా ఎందుకు తీసుకురాలేకపోతున్నారని నిలదీశారు.

# ఎన్నికల ముందు బీజేపీ హైడ్రామా

(మొదటి పేజీ తరువాయి..)

ఐటీ, ఈడీ, సీబీఐ పోలీసులతో మోదీ, అమిత్ షా దాడి చేయించి అరెస్టు జేసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక నేతలను అరెస్టు చేసిన సమయంలో కవితను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు మోదీ, అమిత్ షా రైడ్స్, మ్యాచ్ ఫిక్స్ చేస్తున్నారని అన్నారు. మోదీ, కేడీ గల్లీలో కొట్లాడుకుంటారని ఢిల్లీలో దోస్తులవుతారని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్షల కోట్లకు పడగెత్తిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతు న్నారని తాము ప్రశ్నిస్తే ఇన్నాళ్లు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఇక తెలంగాణలో ఉండదని.. బీజేపీ రెండు ఎంపీ సీట్లను కూడా రాష్ట్రంలో గెలవదని అన్నారు. నల్లధనాన్ని పేదల బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోదీ చెప్పారని ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ప్రతీ ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పారన్నారు. కుల, మత ఘర్షణల పేరుతో మళ్లీ మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో తమకు 14 నుంచి 15 ఎంపీ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని.. సెక్యులర్ పార్టీనే అందరినీ సమానంగా పాలిస్తుందని చెప్పారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వేల కోట్లు ఖర్చు పెట్టి గెలవాలని చూసినా.. ప్రజలు తమను గెలిపించారని చెప్పారు. ఇండియా కూటమిలో రాహుల్ గాంధీనే ప్రధాని అవుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# ఆధ్యాత్మికతకు దిక్సూచి భారత్!

(మొదటి పేజీ తరువాయి..)

ధ్యాన సాధన ద్వారానే ఆయా దేశాలు వేగంగా పురోగతి సాధిస్తున్నాయని చెప్పారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనంలో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ అధ్మాత్మిక మహోత్సవానికి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాంచంద్రమిషన్(హార్ట్‌ఫుల్‌నెస్ సెంటర్) గురూజీ కమలేశ్‌జీ పటేల్ (దాజి) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రసంగించారు. విశ్వ అధ్మాత్మిక వేదిక ద్వారా మన దేశం విశ్వ విజేత దిశగా పయనించాలని అభిలషిస్తున్నట్లు చెప్పారు. సామరస్యాన్ని చాటేందుకు ప్రపంచంలోనే 160దేశాలను హార్ట్‌ఫుల్‌నెస్ సెంటర్ ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. కాగా ధ్యానంతో భవిష్యవాణి చెప్పవచ్చునని 1895లో స్వామి వివేకానంద షికాగోలో వివరించారని, యాభై ఏళ్ల తర్వాత భారత్‌లోనే ఇది సాధ్యమవుతుందని ఆయన అన్నారని కేంద్ర మంత్రి అర్జున్‌రాం మేఘవాలే పేర్కొన్నారు. స్వామి వివేకానంద కల ఇవాళ నిజమైందన్నారు. మనమంతా ఒక్కటేనని ప్రతి వ్యక్తి తన మనసులో అనుకుంటే గనక ఆధ్యాత్మిక భావన పెంచుకోవచ్చునని రాంచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేశ్‌జీ పటే ల్ పేర్కొన్నారు. శాంతిబోధనల ద్వారా ప్రపంచంలో ఉన్న స్వర్గాన్ని భూమండలానికి తీసుకవచ్చే శక్తి ఆధ్యాత్మికతకు ఉందని చిన్నజీయర్ అన్నారు. అంతకు ముందు కన్హా శాంతి వనం ఆవరణలో రాష్ట్రపతి మొక్కను నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఆపోలో ఆస్పత్రి వైస్‌చైర్మన్ ఉపాసన, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పలువురు ఆ2ధ్యాత్మిక గురువులు, ఆయా దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం సాయంత్రం 4:30 గంటలకు రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. రాష్ట్రపతికి గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ ఉన్నారు.

# కవిత అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేసుకుని వెళ్తారని అంతా భావించినా.. అందుకు భిన్నంగా జరిగింది. ఈడీ అధికారులు కవిత నివాసంలోకి ప్రవేశించిన వెంటనే ఆమెతోపాటు ఇంట్లోని సిబ్బంది ఫోన్లను కూడా స్వాధీనం చేసుకోవడంతో లోపల ఏం జరుగుతుందనే విషయం బయటకు వచ్చేందుకు కొంత సమయం పట్టింది. కాగా, కవిత అరెస్టును బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుబట్టింది. దీనిపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించింది. అరెస్టును సవాలు చేస్తూ కవిత తరపు న్యాయవాదులు శనివారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. మరోవైపు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఈడీ ప్రత్యేక బృందం.. మధ్యాహ్నం 1.30 గంటలకు కవిత ఇంటికి చేరుకుంది. ఈడీ డిప్యూటీ డైరెక్టర్ భానుప్రియ మీనా నేతృత్వంలో 12 మంది అధికారుల ప్రత్యేక బృందంలో ఇద్దరు మహిళా అధికారులు ఉన్నారు. కవితతోపాటు ఇంట్లో ఉన్న సిబ్బంది ఫోన్లను స్వాధీనం చేసుకున్న ఈడీ అధికారులు.. కేంద్ర బలగాల సహాయంతో గేటు వద్ద పహారా ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న కవిత తరపు న్యాయవాదులు అక్కడికి వచ్చి.. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా వారు అడ్డుకున్నారు. కాగా, ఈడీ అధికారుల రాకను ఏమాత్రం ఊహించని కవిత.. ఒకింత షాక్‌కు గురయ్యారు. ఆ తర్వాత తేరుకుని దర్యాప్తు అధికారులకు సహకరించారు. వారి సూచన మేరకు తాను ఉపయోగిస్తున్న రెండు సెల్‌ఫోన్లను అప్పగించారు. ఈడీ బృందం అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. సుమారు నాలుగు గంటల పాటు ఈడీ అధికారులు తనిఖీలు, విచారణ నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5.20 నిమిషాలకు కవితను అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో మనీలాండరింగ్ కోణంలో పీఎంఎల్ఏ యాక్ట్ ప్రకారం కవితను అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్.. అరెస్ట్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఈసీఐఆర్/హెచ్ఐయూ -2/14/2022లో మనీలాండరింగ్ అభియోగాలపై అరెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం కారణాలు పొందుపరిచిన 14 పేజీలను కవిత భర్త అనిల్‌కుమార్‌కు ఈడీ అధికారులు అందజేశారు. కవిత అరెస్టును ధ్రువీకరిస్తూ ఈడీ సిబ్బంది ఇంటి గేటు వద్దకు వచ్చి చెప్పివెళ్లడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కవిత అరెస్ట్ సమయంలో ఆమె సోదరుడు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పలువురు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆమె నివాసంలోనే ఉన్నారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారని కేటీఆర్ ఈడీ అధికారుల్ని ప్రశ్నించారు. ఈడీ అధికారిణి భానుప్రియ మీనా తనిఖీలు పూర్తయినట్లు చెప్పారని, ఆ తర్వాత అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పారని, ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్ట్ చేస్తే... చట్టప్రకారం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈడీ అధికారుల్ని కేటీఆర్ హెచ్చరించారు. ఈరోజు మెజిస్ట్రేట్ ముందు



హాజరు పరిచేందుకు అవకాశం లేదంటూనే.. అరెస్టు అని చెప్పడం తీవ్ర అభ్యంత రకరమని పేర్కొన్నారు. ఉద్దేశ పూర్వకంగానే ఈడీ అధికారులు శుక్రవారం వచ్చారని, ఇది సరికాదని అన్నారు. సోదాలు ముగిసిన తర్వాత కూడా కుటుంబసభ్యులను ఇంట్లోకి రావద్దంటూ హుకుం జారీ చేయడమేంటని అధికారులను ప్రశ్నించారు. పార్టీ నాయకులను, కుటుంబ సభ్యులను ఇంటి లోపలికి రానివ్వకపోవడంతో స్థానిక పోలీసులపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బీజేపీ పాలనలో ప్రత్యర్థులపై కక్షసాధింపు: కేటీఆర్

పదేళ్ల బీజేపీ పాలనలో రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధింపు చర్యల కోసం అధికారాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగపరచడం సాధారణంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్'లో ఆరోపించారు. కవిత అరెస్టు విషయం కోర్టు పరిధిలో ఉన్నప్పుడు ఈడీ వ్యవహరించిన తీరు, ప్రదర్శించిన తొందరపాటు చర్యలకు సుప్రీం కోర్టులో సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. కచ్చితంగా ఈ నెల 19న జరిగే సుప్రీంకోర్టు విచారణలో ఈ అంశం పరిగణనలోకి వస్తుందని ఆశిస్తున్నానన్నారు. ఈడీ స్వయంగా సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీని (అండర్ టేకింగ్) తుంగలో తొక్కిందని, చివరకు న్యాయమే గెలుస్తుందని పేర్కొన్నారు. ఈడీ అధికారులు కవితను ఢిల్లీకి తరలించిన నేపథ్యంలో.. కేటీఆర్ శుక్రవారం రాత్రి హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. కాగా, కవితను ఎందుకు అరెస్టు చేస్తున్నారో.. ఈడీ అధికారులు చెప్పలేదని.. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా.. ఎన్నికల ముందు అరెస్టులేంటని ప్రశ్నించారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామని ప్రకటించారు.

### బీఆర్ఎస్ ముఖ్యులతో కేసీఆర్ భేటీ..

కవిత అరెస్టు నేపథ్యంలో ఏం చేద్దాం? అంటూ.. కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్యులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భేటీ అయ్యారు. నందినగర్‌లోని తన నివాసంలో హరీశ్ రావు, కేటీఆర్, సంతోషకుమార్‌తోపాటు ఒకరిద్దరు ఇతర నేతలతో సమావేశమయ్యారు. తదుపరి చర్యలపై వారితో చర్చించినట్లు తెలుస్తోంది.

### సుప్రీం కోర్టులో ఎమ్మెల్సీ కవిత ఛాలెంజ్ పిటిషన్..

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక మలుపు తిరుగుతోంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దూకుడు పెంచారు. ఇందులు ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ ఎమ్మెల్సీ కవితను శుక్రవారం సాయంత్రం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేశారు. అనంతరం ఎయిర్టుకు తరలించారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించనున్నారు. ఈడీ అధికారులు తనను అరెస్ట్ చేయడంపై సవాలు చేస్తూ ఆమె శనివారం సుప్రీం కోర్టులో ఛాలెంజ్ పిటిషన్‌ను దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేసి తీసుకెళ్లేముందు ఆమె బీఆర్ఎస్ శ్రేణులకు అభివాదం చేశారు. చట్టంపై తనకు నమ్మకం ఉందని, న్యాయస్థానంలో తాను గెలిచి వస్తానని ధీమా వ్యక్తం చేశారు. కవిత అరెస్ట్‌తో బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున ఆమె ఇంటికి తరలివచ్చారు. బీజేపీపై ఆరోపనలు చేస్తూ నినాదాలు చేశారు. కవితను అక్రమంగా అరెస్ట్ చేశారంటూ మండిపడ్డారు. ఇదిలా ఉండగా, ఢిల్లీకి వెళ్లే ముందు కవిత కొడుకు ధైర్యం చెప్పారు. అలాగే భర్త సైతం కవితను ధైర్యం చెప్పారు. ఈ కేసులో ఎన్ని అడ్డంకులు ఎదురైనా భయపడేది లేదని, కోర్టులో తనకు న్యాయం జరుగుతుందని ఆమె ధీమా వ్యక్తం చేస్తూ కారులో బయలుదేరి శంషాబాద్ ఎయిర్‌ఫోర్టకు బయలుదేరారు. కాగా, కవితకు నేడు ఢిల్లీలో వైద్య పరీక్షలు చేసిన అనంతరం కోర్టులో హాజరు పర్చనున్నారు. అయితే శంషాబాద్ ఎయిర్ట్ నుంచి బయలుదేరిన కవిత నేరుగా ఈడీ కార్యాలయానికి చేరుకోనున్నారు. రాత్రి ఈడీ కార్యాలయాంలో కవిత ఉండనున్నారు. శనివారం వైద్య పరీక్షల అనంతరం రౌస్‌అవెన్యూ కోర్టులో హాజరు పర్చనుంది ఈడీ.

## కవిత అరెస్ట్ సక్రమమే

- ప్రీవెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్
- పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు
- స్పష్టం చేసిన ఇడి అధికారులు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి15:** దిల్లీ మద్యం కేసులో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశాక ఢిల్లీకి తరలించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఉదయం నుంచి సుదీర్ఘ సోదాల అనంతరం ఈడీ అధికారులు కవితను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కవిత అరెస్టుపై ఆమె సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ ؚ÷ర్ అయ్యారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఈడీ అధికారులు ప్రీవెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ - పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం. 5.20 గంటలకు అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ పేరుతో అరెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'ఎంఎల్‌సీ కవిత.. మనీల్యాండరింగ్ నిరోధక చట్టం -2002 కింద శిక్షార్హమైన నేరానికి పాల్పడ్డారని విశ్వసించేందుకు నా వద్ద కారణాలు ఉన్నాయని ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న జోగేందర్ అనే నేను తెలియజేస్తున్నాను. మనీల్యాండరింగ్ చట్టంలోని సెక్షన్ 19లోని సబ్ సెక్షన్(1) కింద నాకు ఉన్న అధికారాల మేరకు ఎంఎల్‌సీ కవితను అరెస్ట్ చేస్తున్నానని తెలియజేస్తున్నాను. సాయంత్రం 5 గంటలకు అరెస్ట్ చేశాం. అరెస్టుకు గల కారణాలను వివరిస్తూ 14 పేజీలతో కూడిన రిపోర్టును కవితకు అందజేశాం.' అని నోటీసులో పేర్కొన్నారు. అరెస్టుపై స్పందించిన కవిత, ఆమె కుటుంబ సభ్యులు ఈడీ అధికారులతో సంపూర్ణంగా సహకరిస్తామని తెలిపారు. ఈ అరెస్టును అక్రమ అరెస్టుగా అభివర్ణించిన గులాబీ నేతలు న్యాయపరంగా, శాంతియుతంగా, ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొంటామని అన్నారు. కవిత తరలింపునకు ఆటంకాలు లేకుండా రోప్ పార్టీ ఏర్పాట్లు చేశారు. అరెస్టుని అడ్డుకోవద్దని, పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా వ్యవహరించాలని కోరిన కేటీఆర్, హరీష్ రావు, ఇతర పార్టీ సీనియర్

నాయకులు అన్నారు. కవిత అరెస్టుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. ఆమె ఇంటి వద్దకు భారీగా పోలీసు బలగాలను మోహరించారు. అరెస్టుపై ఈడీ జేడీ భాను ప్రియ మీనాతో కేటీఆర్ కు వాగ్వాదం జరిగింది. దీంతో కేటీఆర్ కు ఈడీ జేడీ మీనా అరెస్ట్ వారెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను కాసేపట్లో దిల్లీకి తరలించనున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి విస్తారా లో రాత్రి 8:45 నిమిషాలకు కవితను దిల్లీకి తీసుకెళ్లనున్నారు.

# కాంగ్రెస్‌లోకి దానం, పసునూరి!

(మొదటి పేజీ తరువాయి..)

చేరనున్నట్లు ఈ సందర్భంగా నాగేందర్ తెలిపారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దానం రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. ఇక పసునూరి దయాకర్ సచివాలయంలో ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, పాలకుర్తి కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి ఈ భేటీలో పాల్గొన్నారు. కాగా ఇద్దరు నేతలు ఈనెల 18న కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిసింది. దానం నాగేందర్‌ను సికింద్రాబాద్ ఎంపీగా బరిలో నిలిపే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉందని గాంధీభవన్ వర్గాలంటున్నాయి. మరోవైపు పీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఎంఆర్జీ వినోద్‌రెడ్డి శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తనకు సికింద్రాబాద్ నుంచి పోటీచేసే అవకాశం కల్పించాలని ఆయన కోరినట్లు సమాచారం.

## మల్కాజిగిరిలో మోదీ రోడ్ షో

(మొదటి పేజీ తరువాయి..)

అట్టహాసంగా సాగిన ఈ రోడ్ షోలో అడుగడుగునా పూల వాన కురిపిస్తూ బీజేపీ శ్రేణులు, అభిమానులు ప్రధానికి ఘన స్వాగతం పలికారు. మీర్జాలగూడ నుంచి పీవీఎన్ కాలనీ, సాయిరాం థియేటర్, వెంకటేశ్వర నగర్ మజీద్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాంధీ పార్క్ మీదుగా మల్కాజిగిరి చౌరస్తా వరకు రోడ్ షో సాగింది. ప్రధాని వెంట రోడ్‌షోలో ఈటల రాజేందర్‌తో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఉన్నారు. సాయంత్రం 5.42 గంటలకు బేగంపేటలో దిగిన మోదీకి ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, ఏ.వీ.రెడ్డి స్వాగతం పలికారు. రోడ్డు మార్గంలో 6.16 గంటలకు మీర్జాలగూడ వచ్చిన ప్రధానిని చూడగానే మోదీ.. మోదీ నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. దారి పొడవునా ఏర్పాటు చేసిన 60 స్వాగత వేదికల గుండా ఓపెన్ టాప్ జీపులో అభివాదం చేస్తూ మోదీ రోడ్ షోలో ముందుకు సాగారు. మల్కాజిగిరి చౌరస్తాలో ప్రధాని మాట్లాడతారని అంతా భావించారు. అయితే, ఆయన ప్రసంగం లేకుండా కేవలం అభివాదం చేస్తూ వెళ్లిపోవడంతో పార్టీ శ్రేణులు నిరుత్సాహానికి గురయ్యాయి. సుమారు యాభై నిమిషాల పాటు సాగిన రోడ్ షోతో పరిసర ప్రాంతాలన్నీ బీజేపీ శ్రేణులతో కిక్కిరిసి పోయాయి. ప్రధాని రాక సందర్భంగా కళాకారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లత, చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశర్‌రెడ్డి రోడ్ షోలో పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్: పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ.. నాగర్‌కర్నూల్‌లో శనివారం జరిగే బహిరంగ సభకు హాజరుకానున్నారు. ఇందు కోసం కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని వెలమ సంఘం కల్యాణ మండపం పక్కన సభా స్థలిని సిద్ధం చేస్తున్నారు. ఉదయం 10.45 గంటలకు నాగర్‌కర్నూల్ చేరుకోనున్న ప్రధాని.. గంట పాటు అక్కడ ఉంటారు.

# ప్రతిపక్షాలను వేధించడమే కాంగ్రెస్ లక్ష్యం

- ఎమ్మెల్యే తమ్ముడిపై అక్రమ కేసుల బనాయింపు
- మీడియా సమావేశంలో హరీష్ రావు ఆగ్రహం

**నేటి ఫోకస్ న్యూస్, సంగారెడ్డి-మార్చి15:** ప్రజలకు సేవ చేయడం కంటే ప్రతిపక్షాలను వేధించడమే పనిగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుకుందని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆ పార్టీలో చేరకుంటే అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పటాన్‌చెరు మండలం లక్డారంలో మైనింగ్‌కు అనుమతులు ముగిసినా పనులు చేస్తున్నారంటూ ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనని గాలికి వదిలేసింది. అక్రమ కేసులు పెట్టి మా ఎమ్మెల్యేలను గుంజుకునే ప్రయత్నం చేస్తోంది. వందల మంది పోలీసులు వెళ్లి వేకువజామున 3 గంటలకు అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారు? అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులు గుర్తు పెట్టుకోవాలి. ఏదో ఒకవిధంగా జైలుకు పంపాలని చూస్తున్నారు. బెదిరించి లొంగదీసుకుని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలనుకుంటున్నారు. అధికార పార్టీ నేతలకు అక్కడ క్రషర్లు ఉన్నాయి. వాటికి అనుమతులు లేకపోయినా నడుస్తున్నాయి. భారాస నేతలను టా÷-గ్గ్ ÷ట్ చేస్తున్నారు. మంత్రి ఆదేశాలతో మేం దాడులు చేస్తున్నామని స్వయంగా ఆర్డీవో చెప్పారు. ఈ విషయంలో న్యాయపోరాటం చేస్తాం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌కు శిక్ష వేస్తాం అని హరీశ్‌రావు అన్నారు. అరెస్టు చేసేటప్పుడు ప్రొసిజర్ ఉంటుందని.. ప్రజాస్వామ్య రహితంగా అరెస్టు చేయటం ఘోరమన్నారు. పదేళ్లలో ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదన్నారు. బెయిలబుల్ అఫెనెన్స్ ఉన్నా ఏదో విధంగా క్యారెక్టర్ డామేజ్ చేసి లొంగ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి రాజనర్సింహ ఆదేశాలతోనే అధికారులు ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మూడునెలల కాల వ్యవధిలో మూడవ కేసు పెట్టారన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. ప్రతిపక్షాలపై గోబెల్స్ ప్రచారం చేస్తూ.. బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అన్ని అనుమతులు ఉన్నా వేధించే కార్యక్రమం చేయటం తప్పు అని.. న్యాయస్థానానికి వెళతామని.. న్యాయపోరాటం చేస్తామని హరీష్‌రావు వెల్లడించారు.

# 17 సీట్లలో విజయమే లక్ష్యం

- సికింద్రాబాద్‌లో పర్యటించిన కిషన్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి15:** తెలంగాణలో 17 సీట్లలో విజయం సాధించడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. మరోసారి ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి కోరారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలకు కిషన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈసారి బీజేపీ తెలంగాణలో మెజార్టీ సీట్లు సాధించబో తోంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్‌లో మజ్లిస్?పార్టీని, అసదుద్దీ న్ ఒవైసీని ఓడించి బీజేపీ జెండా ఎగురవేస్తాం. పార్లమెంటు ఎన్నికలకు బీజేపీ యంత్రాంగం సిద్ధంగా ఉంది. వచ్చే ఎన్నికలు ధర్మ యుద్ధం లాం టివి. ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలి. దేశం కోసం, ధర్మకోసం, ప్రజ ల సంక్షేమం కోసం గత 10 ఏళ్లుగా ప్రధాని మోదీ నాయకత్వంలో అనే క కార్యక్రమాలు చేస్తున్నాం. వచ్చే 5 సంవత్సరాలు మరింత అంకితభా వం, సేవాభావంతో పని చేస్తాం. దేశ ప్రజలు కూడా మోదీని మరోసారి ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారు.

# నేడే ఎన్నికల షెడ్యూల్

- మధ్యాహ్నం 3 గంటలకు లోక్‌సభ షెడ్యూల్
- ఎన్నికల సన్నద్ధతపై కసరత్తు, సమీక్ష
- షెడ్యూల్ ప్రకటించగానే కోడ్ అమల్లోకి

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ, మార్చి 15:**

సార్వత్రిక ఎన్నికల సమరం తొలిఘట్టం శనివారం మొదలవుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) లోక్‌సభ, ఆంధ్రప్రదేశ్, ఒడిసా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనుంది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలో ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్, కొత్త కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సంధూలతో కూడిన పూర్తిస్థాయి ఎన్నికల కమిషన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఆ సందర్భంగా ఎన్నికల తేదీలను వెల్లడిస్తుంది. ఆంధ్ర, తెలంగాణల్లో ఏప్రిల్ నెలాఖరులో పోలింగ్ జరగొచ్చని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు 97 కోట్ల మంది అర్హులైన ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. వారికోసం 12 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 4–5 దశల్లో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరిగే అవకాశముంది. ఆంధ్ర, అరుణాచల్, సిక్కిం అసెంబ్లీలకు ఒకే దశలో ఎన్నికలు జరుగుతాయంటున్నారు. నక్సల్స్ ప్రభావం కారణంగా ఒడిసాలో గత ఎన్నికల మాదిరిగా నాలుగు దశల్లో జరిగే వీలుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 303, కాంగ్రెస్ 52, డీఎంకే 24, టీఎంసీ 22, వైసీపీ 22, శివసేన 18, జేడీయూ 16, బీజేడీ 12, బీఎస్పీ 10, టీఆర్ఎస్ 9 సీట్లు గెలిచాయి. ఈ దఫా లోక్‌సభ ఎన్నికలు విపక్ష ఇండియా కూటమికి జీవన్మరణ సమస్యగా మారాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. వివిధ సర్వేలు ఎన్డీయే హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, బీజేపీ సొంతంగా 350 స్థానాలు కైవసం చేసుకుంటుందని అంచనా వేయడంతో అధికార కూటమి సమరోత్సాహంతో ఉంది. కాగా, బీజేపీ ఇప్పటికే 267 మంది అభ్యర్థులను ప్రకటించగా.. కాంగ్రెస్ కూడా 82 మంది అభ్యర్థులను ఖరారు చేసింది. టీఎంసీ బెంగాల్, అసోంలలో పోటీచేసే 47 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఆప్, ఎస్పీ కూడా పలు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాయి.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ తీర్మానం
# వైశ్యులకు వరం..

- సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన వైశ్యులు
- రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సంభు వెంకటరమణ

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా (నేటి ఫోకస్‌న్యూస్) –చారగొండ వెంకటేష్ మార్చి 15:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ ల పథకాలు ప్రజలకు వంద రోజుల్లో అమలు చేసి చూపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాటకు కట్టుబడ్డ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే నాలుగు గ్యారెంటీ స్కీములను ప్రజలకు చేరవేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆర్యవైశ్యుల కార్పొరేషన్ కోసం అదనంగా మంత్రివర్గ తీర్మానం లో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంపై రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శంభు వెంకటరమణ తోపాటు ఆర్యవైశ్యులు ముక్తకంఠంతో హర్షం వ్యక్తం చేశారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని శుక్రవారం శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిలో ఉన్న వివేకానందుని విగ్రహం ముందు ఆర్యవైశ్యులతోపాటు కాంగ్రెస్ పార్టీ నేతలు సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జెడ్పిటిసి అనురాధ కు పాలాభిషేకం చేశారు. ముందుగా కార్పొరేషన్ తీర్మానం ఏర్పాటుపై ఆర్యవైశ్యులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుంటూ సంతోషంలో ఉండిపోయారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు వెంకటరమణ మాట్లాడుతూ....... ఇచ్చిన మాట ప్రకారం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ఆర్యవైశ్యుల్లో ఉన్న అతిపెద కుటుంబీకులకు ఎంతో న్యాయం జరుగుతుందన్నారు. అగ్రకులంలో పుట్టి ప్రభుత్వ పథకాలు అందగా అడుపేదరికంలో ఉన్న ఆర్యవైశ్యులు అనేక బాధలు అనుభవిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఆర్యవైశ్యుల పట్ల కార్పొరేషన్ ద్వారా పేదరికంలో ఉన్న ఆర్యవైశ్యులకు చేదోడుగా వాదోడుగా ఉపయోగపడుతుందని తెలిపారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఆర్యవైశు ్యలకు అండగా ఉంటామని కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేశారని ఆయన 2023 లో మాట మార్చిన బీఆర్ఎస్ పార్టీనీ కుప్పకూలిచ్చే విధంగా ఆర్యవైశ్యులు దెబ్బతీశారని ఈ సందర్భంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమారస్వామి, ఆర్యవైశ్య మహా సంఘం రీజనల్ చైర్మన్ జూలూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల కో ఆప్షన్ నాయకులు రహీం, మాజీ కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపీపీ శంభు శోభ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బిళ్ళ కంటి రమేష్, వైశు ్యలు శంభు శ్రీనివాసులు, కందికొండ భాస్కర్, పద్మజ, గుంత సరిత, రాజేశ్వరి, తులసి నాయక్, కొండపల్లి వెంకటయ్య, సుక్య నాయక్, గోపాల్ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## వేసవిలో తాగునీటి సమస్య రాకుండా
# చర్యలు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)**

వేసవి నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో గ్రామ పంచాయతీల్లో తాగునీటి సమస్యల పరిష్కారం సహా ఇతర అంశాలపై జడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి డీఆర్డీవో, డీపీవో శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో చేతి పంపులు, బోరు బావులకు సంబంధించి ఏవైనా మరమ్మత్తులు చేసేది ఉంటే ఈ నెల 18వ తేదీలోగా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పంపు సెట్ల మరమ్మత్తుల కోసం నిధులు అవసరమైతే మండల ఇంజనీర్ల ద్వారా అంచనా తయారు చేసి పంపాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు సహా పలు మండలాల్లో లేబర్ టర్నౌట్(కూలీల హాజరు) తక్కువగా ఉందని, దాన్ని మెరుగు పరిచే దిశగా సిబ్బంది పని చేయాలని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు ఏపీవోలు ఇతర సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి లేబర్ టర్నౌట్ పెంచేవిధంగా పని చేయాలని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీలో వంద మంది హాజరు అయ్యేటట్లు చూడాలన్నారు. త్వరలోనే నర్సరీలను అటవీ సిబ్బంది ద్వారా పరిశీలన చేయడం జరుగుతుందని చెప్పారు. ఇంటి పన్నులను సేకరణ కొన్ని మండలాల్లో మెరుగ్గా ఉందని, పెద్దమందడి, శ్రీరంగాపూర్, వనపర్తి, పాన్గల్ మండలాల పరిధిలో కూడా ఇంటి పన్ను సేకరణ సోమవారం వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, డీఆర్డీవో ఉమాదేవి, డీపీవో రమణ మూర్తి, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, డీఎల్ పీవో, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.





# ఉన్నతంగా రాణించాలంటే నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**

ఏ రంగంలోనైనా ఉన్నతంగా రాణించాలంటే అందుకు తగ్గ తెలివి తేటలు, నైపుణ్యాలు, వ్యక్తిత్వం పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో రెండవ బ్యాచ్ ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో విద్యార్థుల ల్యాంప్ లైటింగ్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు తమ వృత్తి పట్ల దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు తమ వృత్తిలో బాగా రాణించాలంటే తెలివి తేటలు, నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం చాలా ముఖ్యమని ఉద్బోధించారు. ఆస్పత్రికి వచ్చే రోగి దనికుడైన పేద వాడైన ఇద్దరికీ సమాన సేవలు అందించాలని సూచించారు. వారిలో మనోధైర్యాన్ని నింపడమే కాకుండా జబ్బును నయం చేసే కీలక పాత్ర నర్సులది అని తెలిపారు. కాబట్టి, నర్సింగ్ రంగంలో ఉండేవారి సేవలు ఎంతో ముఖ్యమని కలెక్టర్ కొనియాడారు. కరోనా కష్టకాలంలో నర్సుల సేవలు ఎంతో కీలకంగా నిలిచాయని గుర్తుచేశారు. ఏ రంగంలో అడుగుపెట్టినా ఆ వృత్తిలో ఉన్న విలువలను ఆకళింపు చేసుకుని పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలను పుణికిపుచ్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థికి తరగతి గదిలో నేర్చుకునే విషయాలతో పాటు క్షేత్ర స్థాయిలో వెళ్లి నేర్చుకునే ప్రాక్టికల్ శిక్షణ ఎంతో ముఖ్యమని చెప్పారు. శిక్షణలో ఉన్నప్పుడు మనకు ఏదైనా తెలియని విషయం ఉంటే తెలిసిన వారి నుంచి అడిగి నేర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి భాషా నైపుణ్యాలు సైతం చాలా ముఖ్యమని తెలుగుతో పాటు ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. డీపీఆర్వో సీతారం మాట్లాడుతూ నర్సింగ్ అనేది సేవాభావంతో కూడిన గొప్ప వృత్తి అని అన్నారు. ఒక రోగికి జబ్బును నయం చేయడంలో డాక్టరు తో పాటు నర్సులదీ కీలక పాత్ర ఉంటుందన్నారు. కాబట్టి రోగికి చికిత్స చేయడంలో చక్కటి నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇంద్ర ఝాన్సీ బాయి, అడ్మిన్ విభాగం సిబ్బంది శ్రీధర్ రెడ్డి, రవీందర్, లెక్చరర్లు ప్రవీణ్, సరస్వతి, ఇతర సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కళాశాల ప్రిన్సిపాల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# ఎలక్టోరల్ బాండ్లను మొదటి నుంచి వ్యతిరేకించాం..

**సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు**

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–మార్చి15:**

ఎలక్టోరల్ బాండ్లను మొదటి నుంచి తాము వ్యతిరేకించినట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి కే. నారాయణ తెలిపారు. రాజకీయాలను ధ్వంసం చేసేందుకే ఎలక్టోరల్ బాండ్లను తీసుకొచ్చారని మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. ఎస్బీఐ వ్యవహారశైలి సరిగా లేదు.. ఎస్బీఐ దగ్గర వివరాలు అందించే టెక్నాలజీ లేదా ? అని ప్రశ్నించారు. సమయం లేదు అని దొంగలను కాపాడేందుకే ఎస్బీఐ వివరాలు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. ఏ పార్టీకి ఇచ్చారో సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఎవరెవరికి, పార్టీలకు ఎంత ఇచ్చారో లెక్క తేలాలని నారాయణ పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలు ఇచ్చిన లెక్కలు చెప్పాల్సిందే.. పారదర్శకత ఉండాల్సిందేనని నారాయణ తెలిపారు.దొంగలను, రాజకీయ పార్టీలను కాపాడేందుకు చేసే ప్రయత్నం సరికాదని నారాయణ ఆరోపించారు. లెక్కలు ఇవ్వని అధికారులను విచారణ చేసి జైల్లో వేయాలని పేర్కొన్నారు. అధికారుల వెనుక కేంద్ర పెద్దలున్నారు.. ప్రధాని, కేంద్ర హోంమంత్రి బాధ్యత వహించాలని తెలిపారు. రాజకీయాలను ధ్వంసం చేసేందుకే ఎలక్ట్రోరల్ బాండ్లను తీసుకొచ్చారు.. క్విడ్ ప్రో కో లాభపడిన అందరి వివరాలు బయటకు రావాలని ఆయన కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు.. ఎస్‌బీఐ అందజేసిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఈసీ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. అయితే, ఆ వివరాల్లో ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసిన కొన్ని సంస్థలపై గతంలో సీబీఐ, ఈడీ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు దాడులు చేశాయనే అంశం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. డేటా ప్రకారం, రాజకీయ పార్టీలకు అత్యధికంగా విరాళం ఇచ్చిన మొదటి 30 కంపెనీల్లో 15 కంపెనీలకు పైగా ఈడీ, సీబీ, ఆదాయ పన్ను శాఖల నుంచి దర్యాప్తును ఎదుర్కొన్నాయి.

# పరీక్షల ఫోబియా నుండి బయటపడుదాం!

**నేడు ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత** మరియు కళా స్థాయి వరకు ఆయా స్థాయిల్లోని విద్యార్థులంతా పరీక్షలకు పూర్తిగా సంసిద్ధులవడమే కాకుండా, తీరా పరీక్షలు రాసే%శీ%దుకు సిద్ధమవు తున్న సందర్భమిది, పరీక్ష హాల్లోకి చేరిన విద్యార్థులంతా ఇన్నేళ్లుగా వారు నేర్చుకున్నదంతా ఓ క్రమ పద్ధతిలో రాయడానికి సంసిద్ధులయ్యే క్రమంలో కొంత తెలియని టెన్షన్ కు గురవుతుంటారనేది సహజమే. కానీ ఆ టెన్షన్ నుండి కాస్త కుదుటపడి మనోనిబ్బరంతో నిదానంగా ప్రశ్నల యొక్క అంతరార్థాన్ని అర్థం చేసుకొని అడిగిన ప్రశ్నకు అతి దగ్గరి లేదా సరైన సమాధానం రాయడానికి సిద్ధమవ్వాలి.

ఈ విషయంలో అనవసరపు ఫోబియాల్లోకి వెళ్ళరాదు. ఏ ప్రశ్న అయినా మనకు తెలిసినదే అయినప్పటికీ,పూర్తి సమాధానం మన వద్ద లేకున్నా ఎంతో కొంత పరిజ్ఞానం మాత్రం మన వద్ద ఉండక మానదు. ప్రశ్నను అర్థవంతంగా అవగాహన చేసుకోగలిగితే సమాధానం రాయ డానికి ఉపయుక్తులం కావచ్చు. మార్కుల కేటాయింపు ఆధారంగా జవాబు యొక్క నిడివి ఉండాలి. వీలైనంత మేరకు జవాబులు రాసే క్రమంలో ముద్రరాక్షసానికి తావీయరాదు. అలాగే మేలుబంతికి సైతం ప్రాధాన్యతనివ్వాలి. సమాధానం రాసే క్రమంలో మెయిన్ హెడ్డింగ్స్ ,సబ్ హెడ్డి%శీ%గ్స్ విరివిగా ఉండాలి, సంక్షిప్తతకు ప్రాధాన్యతని స్తూనే, సంపూర్ణ సమాధాన%శీ% దిశగా ముందుకు సాగాలి.ముం దుగా పూర్తి విశ్వాసం కలిగిన సమాధానాలతో మన జవాబు పత్రాన్ని మొదలుపెట్టి, అంచెలంచెలుగా నోన్ టు అన్నోన్ వైపుగా సమాధా నాలు ఉండాలి .నిర్దిష్టత కలిగిన సమాధానాలు పరిశీలకుల దృష్టిని బాగా ఆకర్షిస్తాయి. జవాబుపత్రాలు రాయడంలో కాల విభజనపై కూడా దృష్టిని కేంద్రీకరించాలి.గణితంలో స్టెప్స్ కు బాగా వాల్యూ ఉంటుంది.సైన్స్%డ% సోషల్ ఎగ్జామ్ విషయంలో చక్కటి పటాలను చిత్రీకరించటంతో పాటుగా,మ్యాప్ పాయింటింగ్ కూడా ఎంతో ముఖ్యం.

సమాధానపత్రం నందు అర్థవంతమైన వాక్యాల నిర్మాణంతోనే సమాధానపత్రం పరిపుష్టి అవుతుంది. పరీక్షల సమయంలో తేలికపాటి ఆహారాన్ని తీసుకోవటం. నిద్రలేమితనాన్ని దూరం చేసుకోవడం. మాటిమాటికీ తేనీరు సేవించటం మానాలి.పరీక్షహాలుకు వెళ్లే క్రమంలో సమయపాలన పాటించడం.తదితర చిన్న చిన్న విషయాల్లో కూడా అత్యంత శ్రద్ధ వహించాలి. ఏ విషయంలోనూ అశ్రద్ధను, సోమరితనాన్ని,దరిచేరనీయరాదు. పరీక్షలకు ప్రిపేర్ అయ్యే క్రమంలో రోజువారీ విశ్లేషణతో, సమీక్షలతో ముందుకు సాగాలి. సమయంలో గ్రూపు రీడింగ్ కంటే వ్యక్తిగత రీడింగ్ తో పాటుగా ప్రశాంతతతో కూడిన చక్కటి ప్రదేశాన్ని ఎన్నుకొని ప్రిపేర్ అవటం ఎంతో ముఖ్యం. నేడు రాసిన పరీక్షలపై నిరంతరాయంగా సమీక్షించుకోవడం కంటే తదుపరి రోజు రాసే పరీక్షల కొరకు వున్న ఆ కొద్ది సమయాన్ని ఆదా చేసుకోవడం పై దృష్టిని సారించాలి. పరీక్షాహాల్లోకి వెళ్లిన తర్వాత నీ పూర్తి మేధస్సును నీ పరీక్షాపత్రంపై కేంద్రీకరించాలి.స్నేహితులకు ఏదో సాయం చేయాలనీ,ఆ కోణంలో ఆలోచించి నువ్వు తెలియని ఆదుర్దాలోకి జారిపోతే ,ఈ పోటీ ప్రపంచం లో నీవు వెనుకబడే ప్రమాదం కూడా పొంచి ఉందన్నది మరువరాదు. ఇది విశాలంగా ఆలోచిస్తే స్వార్థమైనప్పటికీ ఈ భావన నుండి దూరమవడంలోనే నీ సుదూర భవితకు చక్కటి మార్గం కాగలదనుటలో సందేహమూ లేదు.



పరాకుశం రఘు నారాయణ
గ్రామం :తొర్రూరు
మహబూబాబాద్ జిల్లా
చరవాణి సంఖ్య: 9949749987

# మల్కాజ్గిరి పార్లమెంటులో గులాబీ జెండా ఎగరవేస్తాం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, హబ్సిగూడ:**

హబ్సిగూడలోని పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పార్టీ కార్యా లయంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా కృషిచేసిన రాగిడి లక్ష్మారెడ్డి కి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం పరిణామమని రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు అలాగే దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్గిరి నుండి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు లకు రాగిడి లక్ష్మారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పార్లమెంటు ఎన్నికల్లో ఎమ్మెల్యేలు అందరిని కలుపుకొని సమన్వయం చేసుకుంటూ ప్రజల్లో ఉంటూ మల్కాజ్గిరి పార్లమెంట్ లో విజయకేతనం ఎగిరేస్తామని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యం రెడ్డి, ఎండి ముస్తాక్, కాసం మహిపాల్ రెడ్డి, పల్లె నర్సింగరావు, బోగోజు వెంకటాచారి, మరియు మాజీ కార్పొరేటర్లు నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# హ్యాష్ ట్యాగ్ వాడకంలో ప్రభాస్ రికార్డు

ప్రభాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బయటే కాదు సోషల్ మీడియాలోనూ ఆయనకున్న క్రేజ్ వేరు. 'బాహుబలి'తో అంతర్జాతీయ స్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్న ఆయన తాజాగా ఓ అరుదైన రికార్డు దక్కించుకున్నారు. ట్విట్టర్‌లో గతేడాది ఎక్కువ వాడిన హ్యాష్‌ట్యాగ్స్ జాబితాలో ప్రభాస్ పేరు టాప్ ప్లేస్‌లో ఉంది. సంవత్సరంపాటు మన దేశంలో నెటిజన్లు ఎక్కువగా ఉపయోగించిన హ్యాష్‌ట్యాగ్‌లను ఎక్స్ తాజాగా ప్రకటించింది. 'టాప్ హ్యాష్‌ట్యాగ్స్ ఇన్ ఇండియా' పేరుతో ఈ జాబితాను విడుదల చేసింది. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో ప్రభాస్ హ్యాష్‌ట్యాగ్ ఏడో స్థానంలో ఉంది. అలాగే ఆయన నటించిన 'ఆదిపురుష్' తొమ్మిదో ప్లేస్‌లో ఉండటవ విశేషం. ఈ లిస్ట్‌లో ఉన్న ఏకైక హీరో ప్రభాస్ కావడంతో ఆయన ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'శౌర్యాంగ పర్వం' పేరుతో 'సలార్ పార్ట్ 2' రూపొంద నుంది. నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తోన్న 'కల్కి 2898 ఏడీ' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్' రూపొందుతోంది. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో రానున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాల తర్వాత సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్'లో నటిస్తారు.








# మంచి సినిమా ఆడుతుంది..

## సౌత్..నార్త్ తేడా లేదు: బన్నీ


మేమంతా ఒకటే.. మేము మేము బాగానే ఉంటాం. మీరు కూడా కలిసికట్టుగా ఉండాలని తరచూ స్టార్ హీరోలు ఫ్యాన్స్‌కు హితబోధ చేస్తుంటారు. పరిశ్రమలో హీరోల మధ్య పోటీ ఉన్నా లేకున్నా సోషల్ మీడియాలో ఫాన్స్ మధ్య వార్, లేదా సౌత్ ఇండస్ట్రీ వర్సెస్ బాలీవుడ్ ఇండస్ట్రీ అని ఎప్పుడూ వాదన జరుగుతూనే ఉంటుంది. ఎన్నో సందర్భాల్లో ఈ విషయాలపై హీరోలు కూడా స్పందించారు. కళకు భాష, ప్రాంతాల తేడా ఉండదని చెబుతుంటారు. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఈ అంశంపై స్పందించారు. ఆరు దశాబ్ధాల బాలీవుడ్ మంచి సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించింది. ప్రస్తుతం హిట్ రేట్ తగ్గిందని పరిశ్రమను విమర్శించడం సరికాదు. దక్షిణాది, ఉత్తరాది అన్న తేడా లేదు. రెండూ సోదర భావంతో గౌరవించుకుంటున్నాయి. సౌత్ సినిమాల ప్రభావం నార్త్ పై ఉన్నట్లు అక్కడి సినిమాల ప్రభావం కూడా ఇక్కడ ఉంటుంది. అంతే కానీ సౌత్, నార్త్ అని భేదం లేదు. మంచి సినిమా ఏ భాషలో విడుదల చేసినా ఆడుతుం దని అల్లు అర్జున్ తెలిపారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప-2' చిత్రంతో బిజీగా ఉన్నారు. వైజాగ్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతోంది. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా కథానాయిక. ఫహాద్ ఫాజిల్, ధనుంజయ, సునీల్, అనసూయ తదితరులు కీలక పాత్రధారులు. ఆగస్టు 15న విడుదల కానుంది.

# ఆనంద్ దేవరకొండ డ్యూయెట్ నుంచి ఫస్ట్ లుక్ విడుదల

ఆనంద్ దేవరకొండ చేసిన అతి తక్కువ సినిమాలతోనే హీరోగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. రీసెంట్‌గా వచ్చిన 'బేబీతో బ్లాక్‌బస్టర్ హిట్‌ని సైతం సొంతం చేసుకున్నారు. కెరీర్ ప్రారంభం నుండి వైవిధ్యమైన పాత్రలను ఎన్నుకుంటూ.. హీరోగా తన రూటే సెపరేటు అనిపించుకున్న ఆనంద్ దేవరకొండ చేస్తున్న మరో విభిన్న చిత్రం 'డ్యూయెట్'. యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ 'డ్యూయెట్' చిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. మధుర శ్రీధర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మిథున్ వరదరాజ కృష్ణన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. మార్చి15 శుక్రవారం ఆనంద్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ 'డ్యూయెట్' సినిమా నుండి.. ఆయన నటిస్తున్న మదన్ క్యారెక్టర్ లుక్‌ను రిలీజ్ చేశారు. మనసంతా ప్రేయసిని నింపుకున్న ప్రేమికుడిగా ఆనంద్ దేవరకొండ ఈ లుక్‌లో దర్శనమిస్తున్నారు. ఈ పోస్టర్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. త్వరలోనే ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఓ డిఫరెంట్ ప్రేమ కథగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించేలా ఈ సినిమా ఉంటుందని, ఆనంద్ కెరీర్‌లో మరో మంచి చిత్రంగా నిలబడుతుందని చెబుతూ.. ఆనంద్‌కు మేకర్స్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# నిజాం అరాచకాలకు అద్దంపట్టిన రజాకార్..




1947 సంవత్సరంలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది, కానీ హైదరాబాద్‌కి మాత్రం స్వాతంత్ర్యం రాలేదు. హైదరాబాద్‌తో పాటు మిగతా తెలంగాణ ప్రాంతం నిజాంల పాలనలో వుండింది. ఖాసిం రజ్వీ నిజాం పాలనలో రజాకార్ సైన్యాన్ని ఏర్పాటు చేసి, హిందూ ప్రజలపై దాడులు చేయడమే కాకుండా.. హైదరాబాద్‌ని భారతదేశంలో విలీనం కాకుండా అడ్డుకున్నాడు. నిజాం పాలనకు, రజాకార్ సైన్యానికి తెలంగాణ ప్రజలు ఎదురొడ్డి చేసిన పోరాటమే 'తెలంగాణ విముక్తి పోరాటం'. ఖాసిం రజ్వీ స్థాపించి న రజాకార్ సైన్యం ప్రజలపై ఎటువంటి ఘాతు కాలకు పాల్పడింది, దానికి ప్రజలు ఎలా ఎదురుతిరి గారు, అప్పటి భారత ప్రభుత్వం ఎలా స్పందించింది? అనే నేపథ్యంలో తీసిన సినిమా ఇది. యాట సత్యనా రాయణ దర్శకుడు, గూడూరు నారాయణ రెడ్డి నిర్మా త. చరిత్ర ఆధారంగా తీసిన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ హోం మంత్రిగా దేశంలోని సంస్థానాలను, రాజ్యాలను భార తదేశంలో విలీనం చేయడానికి ప్రయత్నం చేస్తారు. కానీ హైదరాబాద్ రాజు నిజాం మాత్రం ఒప్పుకో కుండా స్వంతత్రంగా వ్యవహరించాలని అనుకుం టాడు. ఖాసిం రజ్వీ అతని ప్రైవేట్ ఆర్మీ అయిన రజాకార్ సైన్యంతో, అప్పటి నిజాం ప్రధాని లాయక్ అలీ ఖాన్ తో హైదరాబాద్‌ను పాకిస్తాన్ దేశం సహాయంతో తుర్కిస్తాన్‌గా మార్చడానికి ఒక కుట్ర పన్నుతాడు. అందుకు తమ రాజ్యంలోని హిందూ ప్రజలని హింసించి, వారిపై అనేకరకాలైన దాడులు చేస్తూ, వాళ్ళని మతం మార్చుకోవాల్సిందిగా ఒత్తిడి తెస్తాడు. తెలుగు, కన్నడ, మరాఠీ లాంటి అనేక భాషలను నిషేధించి కేవలం ఉర్దూ మాత్రమే ఉండా లని చట్టం తెస్తాడు. తమకి ఇష్టమొచ్చిన రీతిలో ప్రజలపై పన్నులు విధిస్తూ, ఖాసిం రజ్వీ నేతృత్వం లోని రజాకార్ సైన్యం ఒక మారణహోమాన్ని సృష్టి స్తుంది. వారికి ఎదురు తిరిగిన గ్రామాలను స్మశాన వాటికలా తయారు చేస్తారు. అప్పటి భారత హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం పాలన చేస్తు న్న మారణ కృత్యాలను తెలుసుకొని సైనిక చర్యకి పూనుకోవాలని అనుకుంటారు. నిజాం పాకిస్తాన్ సహాయం కోరి, భారత సైన్యం రాకుండా తెలంగాణ ప్రాంత సరిహద్దులన్నింటినీ మూసివేస్తాడు. ఇటువంటి పరిస్థితుల్లో భారత సైన్యం ఏవిధంగా హైదరాబాద్ చేరుకుంది, ఎలా నిజాం పాలనకి చరమగీతం పాడిం ది? తెలంగాణ ప్రజలు ఎటువంటి పోరాటం చేశా రు? ఇవన్నీ 'రజాకార్' సినిమాలో చూపారు. హిం దూ స్త్రీ కనపడితే చాలు అప్పట్లో ఎంత పైశాచికంగా రజాకార్ సైన్యం ప్రవర్తించారు అన్నది చరిత్ర పుటల్లో చెప్పే సత్యాలు. ఈరోజుకి మన పూర్వీకులని అడిగితే చెబుతారు. మత మార్పిడులు, అనేకరకాలైన పన్ను లు, మాటవినని ప్రజలను చిత్ర హింసలకు గురిచేయ డం, సజీవ దహనాలు, ఒకటేమిటి రజాకార్ సైన్యం ఒక మారణహోమం సృష్టించింది. అవన్నీ దర్శకుడు వెండితెరపై కళ్ళకు కట్టినట్టుగా చూపించాడు. తెలం గాణ ప్రజలనుండి ఒక్కొక్క నాయకుడు రజాకార్ సైన్యానికి ఎదురొడ్డి నిలబడటం, ప్రజాసమీకరణ చేయడం, చివరికి సైన్యం చేతిలో ఓడిపోవటం, అవన్నీ దర్శకుడు చక్కగా చూపించగలిగాడు. అలాగే భైరాన్ పల్లె గ్రామ వాసుల సాయుధ పోరాటం.. ఈశ్వరయ్య, గండయ్య టీమ్ నిజాం ప్రభువుపై బాంబు దాడి, ఇవన్నీ బాగుంటాయి. ఇది అందరికీ తెలిసిన కథే అయినా, కమ్యూనిస్టుల పాత్ర కూడా కీలకం. మొత్తం మీద దర్శకుడు యాట సత్యనారా యణకి కథపై పట్టుతో వున్నది వున్నట్టుగా తీసి చూ పించడంలో కృతకృత్యులయ్యారు. ఇక నటీనటుల విషయానికి వస్తే ఖాసిం రజ్వీ పాత్రలో రాజ్ అర్జున్ ఆ పాత్రలో జీవించేశాడనే చెప్పాలి. హావభావాలు, అతని నటన, అసలు నిజంగా ఖాసిం రజ్వీ తెరమీద కనిపించాడు అన్నంత అద్భుతంగా పోషించారు. అత ని చేత అంతలా చేయించిన దర్శకుడిని ప్రశంసించా లి. అలాగే నిజాంగా మకరంద్ దేశ్ పాండే ఆ పాత్రలో ఒదిగిపోయాడు. వల్లభాయ్ పటేల్‌గా రాజ్ సప్రూ మంచి ప్రతిభ కనపరిచాడు. జాన్ విజయ్ నిజాం ప్రధానిగా పరవాలేదు అనిపించాడు. ఇక చాకలి ఐలమ్మగా ఇంద్రజ చేసిన పాత్ర మెరిసింది. రాజా రెడ్డిగా బాబీ సింహ ఒక ముఖ్య పాత్రలో వచ్చి తళుక్కున మెరుస్తాడు.

